సూర్య

17 వ

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,17 డిశంబర్ 2023




# నేడు ప్రభుత్వ లాంఛనాలతో ఎమ్మెల్సీ సాబ్జి అంత్యక్రియలు



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అంత్య క్రియలు ఈనెల 17 వ తేదీ ఆదివారం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ వే ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

ఉదయం 9.30 నుండి11:00 గంటల మధ్య ప్రజల సందర్శనార్థం కలెక్టరేట్ వద్ద ఇండోర్ స్టేడియంలో ఉంచుతారు.

ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ గ్రౌండ్‌కి తీసుకొచ్చే సమయంలో అంబికా థియేటర్ వద్ద ఉన్నయూటీఎఫ్ ఆఫీస్‌లో 30 నిమిషాలు ఉంచుతారు. 11.00కు తరువాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి సత్రం పాడు ఆయన ఇంటి వద్ద కుటుంబ సభ్యులు సందర్శనార్థం తీసుకొని వెళ్తారు. 12:00 గంటలకు సత్రం పాడు ఇంటి వద్ద నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుంది.

అంతిమ యాత్ర సత్రం పాడు , శాంతి నగర, సి అర్ అర్ కాలేజ్, కొత్త బస్టాండు, ఓవర్ బ్రిడ్జి , జ్యూట్ మిల్ వంతెన మీద గా పంపుల చెరువు నుండి వంగాయి గూడెం, పాల తూము సెంటర్ వద్ద ఉన్న మదీనా మస్జిద్ వద్ద గల స్మశాన వాటిక లో 1:00 నుండి 4:00ల ఈ మధ్య సమయంలో అంత్యక్రియలు జరుగుతాయి. అనంతరం సాయంత్రం యూటీఎఫ్ ఆఫీస్‌లో సంతాప సభ జరుగుతుంది.

# జగనన్న ఇళ్లు ఎన్ని నిర్మించారో?

శ్వేత పత్రం విడుదలకు డిమాండ్ ..
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నిధులు
రాష్ట్రంలో అధికంగా దొంగ ఓట్లు ..
తుఫాను నష్టంపై
కేంద్ర ఆర్థిక మంత్రికి నివేదన ..
బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
దగ్గుబాటి పురంధేశ్వరి ..



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ నుండి నీళ్లు తోడుకోవలసి ఉండగా ప్రతి రాజకీయ పార్టీ డబ్బులు తోడుకుంటున్నాయని, త్వరలో పోలవరం ప్రాజెక్టును సందర్శించి అన్ని వివరాలు వివరిస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు శనివారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం విచ్చేసిన ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర సహకారం పూర్తిగా ఉంది అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలపై అన్ని కోణాల్లో జిల్లాల పర్యటనలు చేసి అన్ని చోట్ల కార్యకర్తలతో మాట్లాడి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నా మని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామని, ఏలూరు మెడికల్ కాలేజి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 525 కోట్లు కేటాయించిందని, భారత మాల ప్రాజెక్టు కింద గుండుగొల నుండి కొవ్వూరు హైవే నిర్మాణానికి 2092 కోట్ల కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల పరిస్థితి అందరికీ తెలుసు అని వర్షానికి పునాదులతో సహా కూలిపోతు న్నాయి ఆమె విమర్శించారు. జగనన్న కాలనీలో ఇప్పటి వరకు ఎన్ని ఇల్లు నిర్మించారు అనే దానిపై శ్వేతపత్రం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జనసేన పార్టీతో బిజెపి పొత్తు కొనసాగుతోందని, జనసేన అధినేత కూడా బిజెపితో పొత్తులో ఉన్నామని చెప్పడం జరిగిందని ఆమె అన్నారు అమరావతి నిర్మాణానికి టిడిపి హాయంలో 1500 కోట్లు ఇచ్చామని, అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు కేటాయిస్తే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ చేయలేదని అన్నారు. ఆడుదాం ఆంధ్రా ఏమో గానీ ఆంధ్రా తో మాత్రం వైసీపీ ప్రభుత్వం ప్రజలతో ఆడుకుంటోంది అని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ఏవర్గానికి న్యాయం జరగలేదు అని అవినీతిమయం విషపూరితమాయంగా రాష్ట్రం తయార య్యింది అన్నారు. అవినీతిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి భయబ్రాంతులకు గురి చేయడం జరిగిందని,ఎస్సీ ఎస్టీ బీసీ లకు సంబంధించిన అనేక పథకాలు ఎత్తివేశారు అని విమర్శించారు. మిగ్ జాం తుఫాన్ కి మొట్టమొదటి గా స్పందించి బిజెపి పోగాకు, వరి పంట నష్టాన్ని నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు.

నకిలీ ఓట్లపై ఢిల్లీ లో ఎలక్షన్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసామని రాష్ట్రంలో నకిలీ ఓట్లు భారీ స్థాయిలో నమోదు చేశారని ఆమె విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు. విలేకరుల సమావేశం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సాగికాశీ విశ్వనాథ్ రాజు,జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ఇంచార్జ్ ఎపి ఆర్ చౌదరి,మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దోష రహిత ఓటర్ల జాబితా

## రాజకీయ పక్షాల సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో పారదర్శకంగా దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పక్షాల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిర్రా భరత్(బిఎస్పీ), పి.ఆదిశేషు(సిపిఎం), ఎస్. బాబూ ప్రసాద్(కాంగ్రెస్), పాలి ప్రసాద్(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్‌సిపి)తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదనే ప్రధాన ఉద్దేశ్యంతోప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. తప్పులులేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందినరాజకీయపార్టీల సహకారం అందించాలన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం కనీసం 75 శాతం ఉండాలనే లక్ష్యంతో ఓటర్లను అవగాహన కలిగించే స్వీప్ అవగాహన కార్యక్రమాలను కూడా ముమ్మరం చేస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా గత ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని సంబంధింత ఇఆర్ఓ, ఏఇఆర్ఓల ద్వారా పరిశీలించి ఎక్కడ తక్కువగా ఉందో గమనించి ఓటింగ్ శాతం వృద్ధిపరిచే ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు.

80 ఏళ్లు వయస్సు పైబడిన, నూరు సంవత్సరాలు పైబడిన, విభిన్న ప్రతిభావంత ఓటర్లు,సెక్స్ వర్కర్స్ , ట్రాన్స్ జండర్‌లు తమ ఓటుహక్కు వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. నడవలేని, మంచపట్టివున్న ఓటర్లు సంబంధించిహోంఓటింగ్ నిర్వహణపైపరిశీలనచేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఓటు వినియోగించుకునేందుకు ఏమైన ఇబ్బందులు ఉంటే వాటిని తొలగించి ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, తదితర పంపిణీకి సంబంధించి ఎన్నికల నియమావళికి ఉల్లంగించే వాటిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా సరిహద్దులు, ఇతర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘాచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అక్టోబరు 28 నుంచి డిశంబరు 9వ తేదీ వరకు ఫారం-6,7,8 ద్వారా లక్షా 26 వేల 681 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 99 వేల 826 పరిష్కరించడం జరిగిందని మరో 26 వేల 836 పరిష్కరించవలసివుంద న్నారు. వీటిలో ఫారం-6 కింద 9,072, ఫారం-7 కింద 13,332, ఫారం-8 కింద 4,432 పరిష్కరించవలసియున్నాయన్నారు. వీటిని ఈనెల 18వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పూర్తికాని 17 సంవత్సరాలు నిండిన ప్రొస్పెక్టు ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని వాటిని పరిశీలించిన పిమ్మట వారి వయస్సు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు మాసాలలో ఎప్పుడైతే 18 సంవత్సరాలు నిండుతాయో వారిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనప్పటికీ ఎన్నికల నామినేషన్ తేది వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సప్లమెంట్ ఓటర్ల జాబితాకింద ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏమైనా సమస్యలువుంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయపార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు.

**ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణం బాధాకరం**..సమావేశానికి ముందు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణానికి సమావేశం సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం ఏలూరులోప్రభుత్వ లాంఛనాల ప్రకారం అంత్యక్రియలు జరుగుతాయన్నారు.

## ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే ముప్పిడి



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం పనిచేస్తున్న ఆశ వర్కర్లు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కనీస వేతనం రూ 26 వేల రూపాయలు చేయాలని, స్థానిక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం ద్వారకాతిరుమల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లు చేపట్టిన ఆందోళన శిబిరాన్ని ఆయన సందర్శించి వారితో పాటు ధర్నాలో కూర్చున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అందరినీ మోసం చేసినట్టే, అంగన్ వాడీ వర్కర్లను జగన్ మోసం చేశాడని, పనికితగ్గ వేతనం మాట తప్పాడు.... పక్కరాష్ట్రాల కంటే ఎక్కువ జీతం హామీపైనా మడమ తిప్పాడు.... విపరీతమైన పనిఒత్తిడి పెంచేశాడు.... గత్యంతరం లేని స్థితిలో వేతనాల పెంపు, గ్రాట్యుటీ డిమాండ్ల సాధనకి నిరసన బాట పట్టిన అంగన్ వాడీల ఉద్యమానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంటా బాబ్జి, ఇమ్మడి రత్నజీ, ఏపూరి దాలయ్య,వాసిరెడ్డి ప్రవీణ్, కూరాకుల బుజ్జి, బొల్లిన బాబీ, కొత్తపల్లి సుబ్బారావు, కంకిపాటి గాంధీ, పొనుకుమాటి శ్రీసంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కేవీపీని కలిసిన స్వర్ణాంధ్ర చైర్మన్ కొండవీటి



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్** :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ మాజీ సభ్యులు కెవిపి రామచంద్ర రావు ను స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్‌కళాశాలల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ ఇటీవల మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి ముఖ్యంగానర్సాపురం పార్లమెంటరీకి సంబంధిం చిన పలు విషయాలపై వారు లోతుగా చర్చించినట్లు సమాచారం. కర్ణాటక, తెలంగాణ తరహా లోనే త్వరలో జరగబోయే ఎన్నికలలో రాష్ట్రంలోనూ దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారాన్నికైవాసం చేసుకోవడం ఖాయమని కేవీపీ దిమా వ్యక్తం చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అన్ని చర్యలు తీసుకుంటుందని ఇందుకుపూర్తిసహాయ సహకారాలు అందించాలని అన్నట్లు తెలిసింది.

# వింజరంలో గడపగడపకు ఎమ్మెల్యే



**కుక్కునూరు,మేజర్‌న్యూస్** : వింజరం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ %శీ% కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు.ముందుగా వింజనం సచివాలయం పరిధిలో, బర్లమడుగు, జిన్నేలగూడెం, కొండపల్లి, టకొండపల్లి కోయగూడెంఊ గుండంబోరు, ఎర్రబోరు, ముత్యాలమ్మ పాడు, గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు, అలానే అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారూ ఇంకా అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు రానివారు ఉంటే తెలియజేయాలి అని సూచించారు.

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లిన తరుణంలో అక్కడ స్థానికంగా ఉన్న సమస్యలు మహిళలు బర్లమడుగు నుండి జిన్నెలగూడెం వరకు మట్టి రోడ్డు కావాలని, వైఎస్ఆర్ జలకళ లో మంచినీటి బోర్లు కావాలని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు కావాలని, మహిళలలు ఎమ్యెల్యే కి తెలియజేశారు.

వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులను పిలిచి మహిళలు అడిగినటువంటి కనీస మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి అని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వింజనం సచివాలయం పరిధిలో బర్లమడుగు, గుండంబోరు రెండు గ్రామాలలో సుమారు మొత్తం 50 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మాణం చేపట్టే వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేసి పనులు వెంటనే ప్రారంభించాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. వింజరం గ్రామంలో ఉన్నటువంటి సిఎస్ఐ చర్చిలో ప్రీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అని ఆ ఏసుక్రీస్తును వేడుకున్నానని అన్నారు అనంతరం అక్కడికి వచ్చినటువంటి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు, అధికారులకు, అందరికి ముందుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసి చూపించారని తెలిపారు మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు అండగా ఉన్నారు అని తెలియజేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వివరించారు, అర్హత ఒకటే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి ఇంటికే సంక్షేమ పథకాలు అందించి, ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.

ప్రతి గ్రామంలో ఏ ఇంటికి వెళ్ళినా కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు ఇంకా ఏమైనా ఇబ్బంది ఉంటే చెప్పాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జగడి బాలరాజు, వైస్ ఎంపీపీ. 1 తాంత్ర రాజేష్, జడ్పిటిసి కుంజా నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కుచ్చర్లపాటి నరసింహారాజు, రాయి సత్యనారాయణ గాడిద రాంబాబు రాయి రవి మరియు ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, జే.సి.ఎస్ కన్వీనర్స్, గ్రామ సచివాలయ కన్వీనర్స్, సోషల్ మీడియా కన్వీనర్, గృహసారథులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప.గో. జిల్లా న్యాయమూర్తుల వర్క్‌షాప్

## పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి బి.కృష్ణమోహన్






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణ మోహన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని న్యాయమూర్తులతో వర్క్ షాప్ నిర్వహించారు. శనివారం ఉదయం జిల్లా రెవిన్యూ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న న్యాయమూర్తి బి.కృష్ణమోహన్‌కి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమకుమార్, మొదటి అధనపు జిల్లా జడ్జి జి. రామ్ గోపాల్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఉమ్మడి పశ్చిమగోదావరి న్యాయమూర్తులు ఆంధ్రప్రదేశ్ బార్ అసోషియేషన్ సభ్యులు బి.వి. కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ. విజయ్ కుమార్, రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, న్యాయవాదులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన వర్క్ షాపులో రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి. శివశంకరరావు తో కలిసి వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ వర్క్ షాప్ లో క్రిమినల్ కేసులలో వాస్తవ ఔచిత్యము ఒక అవలోకనం, సెక్షన్-1 విజయాలు, ప్రేరణ తయారీ ప్రవర్తన, ఔచిత్యము, పరీక్ష గుర్తింపు కాలాలు, అలీబీ, సెక్షన్ల-2 క్రిమినల్ కేసుల్లో అడ్మిషన్లు కన్ఫేషన్స్ ఔచిత్యము, సహ నిందుతుల ఒప్పుకోలు, అధనపు జ్యూడిషియల్ కన్ఫేషన్ , ఒప్పుకోలు ఉపసంహరించుకొనుట, సెక్షన్లు 3,4 ఔనత్యములు, ఆమోదయోగ్యత, మరణిస్తున్న ప్రకటనలు, నిపుణలు అభిప్రాయం, క్రిమినల్ కేసుల్లో సివిల్ కోర్టుల తీర్పులు, వైస్ వెర్సా తదితర అంశాలపై వర్క్ షాప్ లో వివరించారు. ఈ వర్క్ షాప్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ బి. వసంతలక్ష్మి, పి. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ జిల్లా జడ్జి ఎవి పార్థసారథి (రిసోస్ పర్సన్స్) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి మేరీ ప్రశాంతికి ప్రతిష్టాత్మక డీజీపీ డిస్క్ అవార్డు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఏలూరు జిల్లా ఎస్‌పి దాసరి మేరీ ప్రశాంతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి డిస్క్ అవార్డు లభించింది. శనివారం గుంటూరు జిల్లా మంగళగిరిలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవార్డు రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి 2022 సంవత్సరంలో శాంతి భద్రతల పరిరక్షణ, నిందితులకు కఠిన శిక్షలు, బెస్ట్ పోలీసింగ్, తదితర విభాగాలలో ఎస్పీ మేరీ ప్రశాంతి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించి ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిస్క్ అవార్డు అందజేశారు. 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాలలో ఎస్పీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించిపతకంఅందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ డి మేరీ ప్రశాంతి సమర్థవంతంగా నిర్వహించి కీలక కేసులలో స్పీడ్ ట్రైల్ నిర్వహణకు సహకరించి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు పడేలా కృషి చేశారు.

## హెర్బాలైఫ్ ఇండియా, షులిని'వర్శిటీ'ద్వారా డైరెక్ట్ సెల్లింగ్లో మేనేజ్మెంట్ ప్రోగ్రాం




**తణుకు, మేజర్ న్యూస్ :** గ్లోబల్ న్యూట్రిషన్ కంపెనీ హెర్బాలైఫ్ ఇండియా, హిమాచల్ ప్రదేశ్ సోలన్ లోని షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ తొలిసారిగా ఒక ఒప్పందంపై సంతకం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ అనే సబ్జెక్టును చేర్చేందుకుసంయుక్తంగాముందడుగు వేశాయన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు హెర్బాలైఫ్ తో జరిగిన ఒప్పందం లో భాగంగా షూలిని యూనివర్సిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డైరెక్ట్ సెల్లింగ్ ఇన్ అకాడమిక్స్ (సీఈడీఎస్ఏ)ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈచొరవతో హిమాచల్‌కుచెందినప్రముఖ యూని వర్సిటీలో బీబీఏ, ఎంబీఏ కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ మేనేజ్ మెంట్ ఒకసబ్జెక్టుకావడంగమనార్హమన్నారు. ఈమేరకుయూనివర్సిటీ యాజమాన్యం2023-24కొత్త అకాడమిక్ క్యాలెండర్‌లో ఈ కోర్సు కు సంబంధించిన వివరాలను పొందుపరనుందన్నారు. విద్యార్థుల కు, వ్యాపారులుగా ఎదగాలని ఆశించే వారికి ఈ కోర్సు వల్ల అనేక లాభాలు జరుగుతాయని ఆశిస్తోంది అశా భావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మాత్రమే కాదు, భారత డైరెక్ట్ సెల్లింగ్ సెక్టార్‌కు కూడా ఉపయోగపడుతుందనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ హెర్బాలైఫ్ ఇండియా అజయ్ కన్నా వివారించారు.

సూర్య

పశ్చిమ గోదావరి

ఆదివారం

17 డిశంబర్ 2023



## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**కలిదిండి,మేజర్‌న్యూస్:** సుగుణ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థులకు ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎవర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా స్థానిక తహసిల్దార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును రాబోయే ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . సుగుణ కాలేజీ అధినేత కారే రాజమణి మాట్లాడుతూ, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నాయకున్ని ఎన్నుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు కాలేజీ క్యాంపస్ ముందు మానవహారంగా తహసిల్దార్ తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు కొత్తపల్లి మద్దతు



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** అంగన్వాడి సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆందోళన ఉధృతం చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరుగుతున్న నిరసన దీక్షను మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు శనివారం సందర్శించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి వెంట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వైయస్ బాబులు, లంకలపల్లి నాగేశ్వరరావు, పెదపాటి ప్రసాద్, గుత్తుల బలి చక్రవర్తి, సిఐటియు నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాముతదితరులు ఉన్నారు.

# కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం






### పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఏపీలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేటాయించిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని, రాష్ట్రంలో కూడా బిజెపి ప్రధాన శక్తిగా ఎదుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెం లోని దొండపూడి రామలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించిన బిజెపి బూత్ స్వశక్తికరణ జిల్లా సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బూత్ స్థాయిలో బిజెపి పటిష్టానికి కార్యకర్తలు కృషి చేయాలని, ప్రతి కార్యకర్త తమ ఓటుతో పాటు మరో నలుగురి చేత భారతీయ జనతా పార్టీకి ఓటు వేసేలా పనిచేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ఈ ప్రభుత్వం చేని విధంగా అన్ని రంగాల్లోనూ దేశాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధులు గురించి ప్రజలకు వివరంగా కార్యకర్తలు తెలపాలని ఆమె కోరారు. జిల్లాలోని ప్రతి బూత్ కు కమిటీలను జనవరి ఐదో తారీకు నాటికి పూర్తి చేయాలని ఆమె జిల్లా నాయకులను ఆదేశించారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషిచేసి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చేలా పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సాగి కాశీ విశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల కిషోర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే అనిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని గ్రేడ్ 1-6 వరకు పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీల సాధారణ పరిపాలన మరియు ఆర్థిక వ్యవహారాలపై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారిని ఎంపిఎన్ సుందరి మాట్లాడుతూ సాధారణ పరిపాలన మరియు ఆర్థిక వ్యవహారాలపై సుదీర్ఘంగా పలు సలహాలు సూచనలను వివరించారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శంకర్రావు, విస్తరణ అధికారి (పిఆర్&ఆర్డి ) సిహెచ్ శేఖర్ మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో దూసుకుపోతున్న మాజీ ఎమ్మెల్యే 'చిన్నం'



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య మండలంలో పలు గ్రామాలలో మద్దతు పెంచుకుంటూ,తన సత్తా చాటుకుంటూ దూసుకుపోతున్నారని, మండలంలో ప్రజలు నలుగురు వ్యక్తులు కలిసిన చోట ఆయన గురించి గుసగుసలాడు కుంటున్నారు. మండల పరిధి కొత్త ఈదర గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిశెట్టి పూర్ణచంద్రరావు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీ శాసనసభ్యుల ఆధ్వర్యంలో శనివారం తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు తన అనుచరులతో కలిసి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూ, రానున్న ఎన్నికలలో చిన్నం విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.అదే విధంగా ఈదర గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ బడుగు రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ కుంకునూరు ఆంజనేయులు శనివారం మాజీ శాసనసభ్యుల కు మద్దతు ప్రకటించారు. వీరు ఇరువురు వారి అనుచరులతో కలిసి చిన్నంకు మద్దతు ఇస్తూ,వచ్చే శాసనసభ ఎన్నికలలో ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య తనకు మద్దతు ప్రకటించిన నాయకులను సాదరంగా ఆహ్వానించారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..పులపర్తి



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :**వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రెండో సెక్షన్ శనివారం పాలకొల్లు మండలం ఆగర్రులో ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిలు గా రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,జిల్లా ఇన్చార్జిఎనిమిరెడ్డి మాలకొండయ్య పశ్చిమగోదావరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులునార్ని తాతజీ హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్, అండ్ జిల్లా వికాస్ భారత్ సంకల్పయాత్ర కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూప్రధాన మంత్రినరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలన్నారు.9 ఏళ్ల బిజెపి దేశం ఎంతో అభివృద్ధి అయిందన్నారు. ఈ సభలో ,జిల్లా యస్ సి మోర్చ ప్రధానన కార్యదర్శి మారంపూడి రాము, పెచ్చేట్టి శేకర్,గ్రామంలో ఉన్న బిజెపి నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు ,గ్రామ పంచాయతీ సర్పంచ్ సాక గంగా రత్నం ఉప సర్పంచి: ఎస్ మురళి కృష్ణంరాజు వెంకటేశ్వరరావు ఎమ్మార్వో పెద్ది రాజు,హౌసింగ్ ఏఈ శ్రీనివాస్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ,పిఎసి డాక్టర్ విస్తరణ అధికారి వైభవతి,ఎంఈఓ జి వీరస్వామి,డిపిఆర్సి ఆర్పి విశ్వనాథం,ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్న గోపురంలో ధనుర్మాస వ్రత ఉత్సవములు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం నందు, ధనుర్మాస వ్రత ఉత్సవములు డిసెంబర్ 17 నుండి జనవరి 14 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ పి.టీ గోవిందరావు తెలిపారు, పట్టణానికి చెందిన ప్రముఖులు వైసిపి పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, శాసనసభ్యులు డాక్టర్ నిమ్మ ల రామానాయుడు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, తదితర ప్రముఖ ులు హాజరవుతారని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జవ్వాజి పాను కాలు వచ్చే భక్తు లకుఅన్నిఏర్పాట్లుఆలయమర్యాదలతోచేయనున్నట్లు వెల్లడించారు,

### పంట నష్టం నమోదు సర్వే పూర్తి : ఏవో ఉషారాణి




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండల పరిధిలో పంట నష్టం నమోదు సర్వే కార్యక్రమం పూర్తయిందని వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. ప్రాథమిక అంచనాల మేరకు 1200 ఎకరాల విస్తీర్ణంలో పంట దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఆ తరువాత గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, సచివాలయ వ్యవసాయ సహాయకులు సభ్యులుగా గల కమిటీ పంట నష్టం నమోదుకు నిర్ణయించిన నిబంధనల మేరకు సర్వే నిర్వహించగా మండల పరిధిలో 312 మంది రైతులకు చెందిన 520 ఎకరాల విస్తీర్ణంలో పంట నష్టపోయినట్లు లెక్క కట్టారు. వీటి వివరాలను రైతు భరోసాల కేంద్రాల వద్ద ప్రదర్శన కోసం ఉంచామన్నారు. దీనిపై రైతులు తమ అభ్యంతరాలను ఈనెల 22వ తేదీలోగా రైతు భరోసా కేంద్రాలకు తెలియజేయాలని కోరారు. ఆ మేరకు మరొకమారు సర్వే నిర్వహిస్తామని తెలియజేశారు. మండల పరిధిలో వరకు ఇంతవరకు 23,385 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు. ఇంకను ఆలస్యంగా కోతలను కోసిన వ్యవసాయ క్షేత్రాల నుంచి 1500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించవలసి ఉందన్నారు. ఇంతవరకు ధాన్యం తరలించిన రైతులకు సుమారు 50 కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉండగా రూ. 11 కోట్ల చెల్లింపులు జరిగాయని వివరించారు.

### పాండురంగ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**భీమడోలు, మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు శనివారం భీమడోలు మండ లంలో పర్యటించారు . దీనిలో భాగంగా ఎం ఎం పురం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద 10 లక్షల రూపాయల దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులతో నిర్మిస్తున్న పాండు రంగ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భీమడోలు ,పూళ్ళ సొసైటీల అధ్యక్షులు రావిపాటి సత్య శ్రీనివాస్ ,కందులపాటి రాజీలు ,ఎంపిటిసి జి .శ్రీనివాసరావు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణారావు పాల్గొన్నారు.

### ఆకలి బాధలతో గడ్డి తింటున్నట్టు అంగన్వాడీల వినూత్న నిరసన



**ఏలూరు,మేజర్ న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలు సమ్మె పర్కరించక పోతే, వైసీపీ ఇంటికి పోవడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ రవి హెచ్చరించారు. శనివారం ఉదయం ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద 5 వ రోజు అంగన్వాడి కార్యకర్తలు సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అంగన్వాడి సమ్మె పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించక పోతే రాబోయే ఎన్నికల్లో వైసిపి నే ఇంటికి పంపిస్తారు అని అన్నారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేస్ యాప్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ నగర కార్యదర్శి పి కిషోర్ మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రం ఇద్దరు తోడు దొంగలు లాగా అంగన్వాడి లకు జీతాలకు పెంచకుండా అన్యాయం చేశాయి అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన ద్వారకాతిరుమల మహాపాదయాత్ర



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** ఘనంగా ముగిసిన ద్వారకాతిరుమల( చిన్న తిరుపతి) మహాపాదయాత్ర గురువారం తెల్లవారుజామున4 గంటలకు పెనుమంట్ర పరిసర గ్రామాల నుండి తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 200మంది భక్తులు ద్వారకాతిరుమల బయలుదేరారు సుమారుగా 75 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగి స్వామివారిని దర్శించుకుంటం జరిగిందనిసుధీర్ రెడ్డి తెలిపారు ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు, ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ద్వారకాతిరుమలలో ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు, చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు 75 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వొచ్చిన భక్తుల కు వసతి,మరియు భోజనాలు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు, ఇన్ని సహాయ సహకారాలు అందించినటువంటి శ్రీరంగనాథ రాజు కి పాదయాత్ర చేసిన భక్తులు కు తేతలి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు, ఇంత పెద్ద ఎత్తున దిగ్విజయం కావడానికి సహకరించిన పెనుమంట్ర పరిసర గ్రామ ప్రజలకు పెనుమంట్ర యువకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలుతెలుపుతునని సుధీర్ రెడ్డి చెప్పారు ఈ కార్యక్రమం ఎంత పెద్ద ఎత్తున దిగ్విజయం కావటానికి సహకరించిన ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకి మరియొక్కసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సుధీర్ రెడ్డి తెలిపారు.

## వైభవంగా ముగిసిన సెయింట్ థెరెసా కాలేజీ జూబ్లీ వేడుకలు








**ఏలూరు,మేజర్‌న్యూస్ :**సెయింట్ థెరీసా70వ సంవత్సరాల వార్షికోత్సవ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శనివారం ఘనంగా జరిగాయి. వివరాలు లోకి వెళ్తే ఏలూరులో స్థానిక చింతలపాటి సత్యవతి దేవి సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఈనెల 15 16 తేదీలలో జరిగిన జరిగిన ప్లాటినం జూబ్లీ ముగింపు వేడుకలలో సెయింట్ ఆన్స్ ఈస్టర్ ప్రావెన్స్ సుపీరియర్ సిస్టర్ శౌరీలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థినులకు సందేశం ఇస్తూ మనం తోటి వారి నుంచి ఏది కోరుకుంటామో అదే వారికి ప్రతి నిమిషం ఇవ్వడానికి ప్రయత్నించాలి అన్నారు. గౌరవ తిధిగా పాల్గొన్న ఐఎంఆర్ఎఫ్ . సీఈవో ప్రొఫెసర్ రత్నాకర్ మాట్లాడుతూ తమ సంస్థకు మహిళా కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని, ఇక ముందు సంవత్సరాలలో కూడా తమసంస్థలమధ్యఈబాంధవ్యంకొనసాగుతుందని తెలియజేశారు .కార్యక్రమంలో జేవియర్ బోర్డ్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కు చెందిన ఫాదర్ ధనపాల్ ప్రసంగించారు. అనంతరం కళాశాల సుపీరియర్ కరెస్పాండెంట్ మదర్ ఎర్నెస్టిన్ ఫెర్నాండెస్ మాట్లాడుతూ ఈ కళాశాల ప్లాటినం జుబిలీ జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. తాను ఈ కళాశాలపూర్వపు విద్యార్థినని తెలియచేసారు. కార్యక్రమంలో కళాశాల పూర్వపు ప్రధాన చార్యులు డాక్టర్ మరియట్ట,డాక్టర్ తెరేసా చెరియన్, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, తదితరఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కరించకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. ద్వారకాతిరుమల మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల చేపట్టిన ఐదవ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర రావు కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒగన్వాడీల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం సెంటర్ల తాళాలు తలుపులు బద్దలు కొడుతూ చట్టాన్ని ఉల్లంఘిస్తోందని విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సర కాలంగా ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా జగన్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. మాట తప్పి,మడమ తిప్పిన నేతగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. అంగన్వాడీల ఐక్యతను చూసి ప్రభుత్వం భయపడుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక అంగన్వాడీలను వివిధ తనిఖీల పేర్లతో వేధించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణా రాష్ట్రం కంటే వేయి రూపాయలు అదనంగా జీతం ఇస్తానని నమ్మబలికి అంగన్వాడీలను నిలువునా మోసగించారని అన్నారు. కేవలం వేయి రూపాయల జీతం పెంచి అంగన్వాడీల సంక్షేమానికి ఎసరు పెట్టారన్నారు. కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని,గ్రాట్యూటీ అమలు చేయాలని,పేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని,ఫించన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి సంతాపం..ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి అంగన్వాడీలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు తీవ్ర సంతాపం ప్రకటించారు.

# డెంటల్ కాలేజీలో ఫుట్ బాల్ సెలక్షన్స్



**పెదవేగి,మేజర్‌న్యూస్ :**డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ విజయవాడ ఆధ్వర్యంలో డాక్టర్ ఈ త్రిమూర్తి సారధ్యంలో శనివారం సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యందు ఫుట్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు.ఈ సెలక్షన్ కి ఆర్గనైజింగ్ సెక్రటరీ సెయింట్ జోసెఫ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్ నల్లయ్య ఆధ్వర్యంలో జరిగాయి.ఆంధ్ర రాష్ట్రంలోని మెడికల్ కళాశాల, దంత కళాశాల హెల్త్ యూనివర్సిటీ కి సంబంధించిన ఇఫ్లేటెడ్ కాలేజెస్ లోని చదువుతున్న విద్యార్థులకు ఈ ఎంపికను నిర్వహించారు. వీరు తమిళనాడులోని మద్రాసు నగరమునందు ఎస్ ఎం ఆర్ యూనివర్సిటీ నందు 25 వ తేదీ నుంచి నిర్వహించే సౌజోన్ ఫుట్బాల్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ ఫాదర్ జి. మోజెస్, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిక్స్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవ రాజు ఎంపికైన వారిని అభినందించారు.ఎంపికైన వై మనీష్, డి సాగర్ సెయింట్ జోసెఫ్ దంత కళాశాల ఎస్ వంశీకృష్ణ ,కె గణేష్ రాఘవ, డి ప్రసన్న సాయి, టీ వేద విహార్ పిన్నమనేని సిద్ధార్థ కళాశాల సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఎస్ సుధీర్ ఎన్నారై వైజాగ్ సగున్ కుమార్,కే మేఘవర్ధన్ జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఎస్కే కుతుబ్ ఏ సి ఎస్ ఆర్ మెడికల్ కళాశాల ఎండి సుల్తాన్ నారాయణ మెడికల్ కళాశాల పి దస్తగిరి గవర్నమెంట్ మెడికల్ కళాశాల కె జాషువా సిద్ధార్థ మెడికల్ కళాశాల హెచ్ చరణ్ ఆంధ్ర మెడికల్ కళాశాల కేవీఎల్ సుదర్శన్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఫుట్బాల్ కోచ్ సిరాజ్ వద్దీన్ నారాయణ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జె సెల్వి బాబు వారు ఎంపిక చేశారు. ఈ ఎత్తుకు నందు ఆశ్రమం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరాజు గుంటూరు ఎన్నారై కళాశాల ఫిజికల్ డైరెక్టర్ టి గురునాథ్ రాష్ట్రము నుంచి వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## 27వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని 27వవార్డు మెరకగూడెంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోయూనిట్ ఇంచార్జ్లు మావూరి ఆనంద్, దొంగ పద్మారావు, బూత్ కన్వీనర్ పరువు బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
17 డిశంబర్ 2023


# పోరాటయోధుడు ఎమ్మెల్సీ సాబ్జి



భీమడోలు,మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ,కార్మికుల సమస్యలపై పోరాడిన యోధుడు,శాసన మండలి సభ్యులు షేక్ సాబ్జీ. ధన్యజీవి అని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు.సాబ్జీ మృతి పట్ల శనివారం మండలంలోని వివిధ ప్రాంతాలలో సంతాప సభలను నిర్వహించారు.ఆయనకు నివాళులు సమర్పించారు. దీనిలో భాగంగా గుండుగొలను గ్రామంలో శనివారం నిర్వహించవలసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శాసనసభ్యులు రద్దు చేశారు. భీమడోలుఎంపిడిఓ కార్యాలయం.వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి ఆధ్వర్యంలో ఐకెపి మరియు పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది సంతాప సభను నిర్వహించారు. . అంగన్వాడీలు తమ సమ్మె 5వ రోజుకు చేరుకున్న సందర్భంగా నోటికి నల్ల. రిబ్బన్లను కట్టుకొని నిరసన కార్యక్రమం కొనసాగించారు. కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు తో పాటు రైతు సంఘం జిల్లా నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు తో కలిసి సాబ్జీ కి నివాళులు సమర్పించారు . భీమడోలు మండల వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయులు మండల విద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో సాబ్జీ సంస్మరణార్థం సంతాప సభ నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు .కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బాల భాస్కర్, పిఆర్టియు నాయకులు శరీన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సాబ్జి మృతికి జడ్పీ సంతాపం



ఏలూరు,మేజర్ న్యూస్: ఈ నెల 15వ తేదిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించిన ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సి షేక్ సా బ్జీ మృతి పట్ల జిల్లా ప్రజా పరిషత్ సంతాపం తెలిపింది.శనివారం కార్యాలయము యందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ముఖ్యకార్యనిర్వాహణ అధికారి కే.యస్.యస్ సుబ్బారావు, ఉపముఖ్యకార్యనిర్వాహణ అధికారి యస్ నిర్మల జ్యోతి, కార్యాలయ సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు.

# వచ్చే ఏడాదికి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి





**-మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో పురంధేశ్వరి ప్రత్యేక పూజలు**

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి జంగారెడ్డిగూడెం పర్యటన బిజెపిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జిల్లా వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి జంగారెడ్డిగూడెం పర్యటనకు విచ్చేసిన పురంధేశ్వరికి ఘన స్వాగతం పలికారు. మొదట జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులను ఆమె సందర్శించి అధికారులతో సమావేశమై రహదారి నిర్మాణం పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2024 అక్టోబర్ నాటికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు పూర్తవుతాయని అధికారులు ఆమెకు తెలిపారు. అనంతరం మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని పురంధేశ్వరి సందర్శిం చారు. ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో పురంధేశ్వరికి స్వాగతం పలకగా ఆమె స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి జంగారెడ్డిగూడెం పట్టణంలోని దొండపూడిరామలక్ష్మి కళ్యాణమండపంకు బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్,నిర్మల కిషోర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి టిడిపి నేత 'దాసరి' సంతాపం

ఏలూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు వారి క్యాంపు కార్యాలయంలో సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ కారు యాక్సిడెంట్‌లో మరణించిన షేక్ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా టీచర్స్ ఎమ్మెల్సీగా పని చేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో వారికి అంకితభావంతో సేవ చేసిన మహోన్నత వ్యక్తి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రస్తు తం జరుగుతున్న అంగన్వాడి, ఆశా వర్కర్ల రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమాల్లో వారికి సానుభూతి వ్యక్తపరుస్తూ ఆకివీడు సమీపంలో చెరుకువాడ గ్రామంలో జరిగిన యాక్సిడెంట్ మరణించడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని వెంటనే దర్యాప్తు చేసి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఆఖరి నిమిషం వరకు ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ మరణించిన సాబ్జీకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



నర్సాపురం, మేజర్‌న్యూస్ :జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్టుల్లో పని చేస్తున్న న్యాయ సిబ్బందికి, న్యాయ వాదులకు, న్యాయవాద గుమాస్తాలకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి వారి సహకారంతో బీపీ , డయాబెటిస్, హెచ్ బి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్.ఆర్.ఐ. ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయి గుర్తింపు:చైర్మన్ డా,వెంకట్రావు



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధి పోతవరపాడు గ్రామ సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి శుక్రవారం (15/12/2023)న న్యూఢిల్లీ హాబిటాట్ సెంటర్లో నిర్వహించిన డిజి-100 సమిట్‌లో ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అనుచిత స్థానం లభించినట్లు కళాశాల చైర్మన్ డా, ఆర్. వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశంలో డిజిటల్ యుగం నడుస్తున్న కాలంలో హైయ్యర్ ఎడ్యుకేషన్ రంగంలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కలిగిన100విద్యాసంస్థలు మరియు యూనివర్సిటీలను డిజీ-100 సదస్సులో గుర్తింపు ఇచ్చి ఆ విద్యాసంస్థలను ఘనంగా సత్కరించారనిఅన్నారు. ఈ కోవలో ఆంధ్రాకు చెందిన ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉండటం ఎంతో సంతోషదాయకమని కళాశాల ప్రిన్సిపల్ డా.నాగభాస్కర్ పేర్కొన్నారు.అడ్మిషన్& అడ్మినిస్ట్రేషన్ విభాగంలో, ట్రైనింగ్ & ప్లేస్మెంట్స్ మరియు ఎగ్జామినేషన్ విభాగాలలో డిజిటల్ ఆన్లైన్ అనుసంధానం ద్వారా సేవలను తక్షణం విద్యార్థులకు అందించే కొద్దిపాటి విద్యాసంస్థలలో ఎన్.ఆర్.ఐ.కి పేరు రావడం ఈజాతీయస్థాయి గుర్తింపు కాళాశాల యొక్క ప్రగతిని సూచింస్తుందనిఅకడమిక్‌డైరెక్టర్ డా.జి.సాంబశివ రావు తెలిపారు.ఈ అవార్డును డిజి-100 ప్రతినిధుల చేతుల మీదుగా కళాశాల ప్లేస్మెంట్ డైరెక్టర్‌డా.ఎన్.వి.సురేంద్రబాబుఢిల్లీలో అందుకున్నారు .ఈ అభినందన సభలో అన్ని విభాగాధిపతులు డైరెక్టర్స్,డీన్స్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్‌కి మద్దతు తెలిపిన టిడిపి నాయకులు

**టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంఢ్రాజు శ్రీనివాసరావు**



కలిదిండి,మేజర్‌న్యూస్: కలిదిండి మండలంలోని బస్టాండ్ ఆవరణలో మండలంలోని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు ఈరోజు తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం తరఫున సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్స్కు హెల్పర్స్ కు నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీరాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి అంఢ్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో పాదయాత్ర చేస్తూ అంగన్వాడి వర్కర్స్‌కు హెల్పర్స్‌కు అధికారంలోకి రాగానే మీ న్యాయమైన కోర్కెలను మీసమస్యలను పరిష్కరిస్తానని,హామీ ఇచ్చి అధికారంలో వచ్చినాలుగుసంవత్సరాల ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పరిష్కరించకపోవడంచాలా దురదృష్టకరమని, అంగన్వాడివర్కర్స్‌న్యాయమైన కోర్కెలైన కనీస వేతనం కల్పించాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని. మినీ సెంటర్లనుమెయిన్ సెంటర్లుగా చేయాలని.మినీవర్కర్స్‌కు ప్రమోషన్ ఇవ్వాలని కోరారు.అలాగే 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే అంగన్వాడీ వర్కర్స్‌యొక్కన్యాయమైన సమస్యల్ని పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ బాధ్యత తీసుకుంటుందని అన్నారు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి ప్రీస్కూల్ బలోపేతం చేయాలి హెల్పర్ల ప్రమోషన్‌లో నిబంధన రూపొందించాలి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలి. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ బీమా ఇవ్వాలి అన్నారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు లంకా రత్నారావు మాట్లాడుతూ, వైయస్సార్ సంపూర్ణ పోషక మేము చార్జీలు పెంచాలని గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని 2017 టీఏ బిల్లులు ఇతర బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. వెంకటాపురం సర్పంచ్ గొడవల శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ఐదు రోజులుగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం ముద్దు నిద్ర లో ఉందని, అంగన్వాడి వర్కర్స్ ఆయమైన కోరికలు పరిష్కరించకపోతే అంగన్వాడి వర్కర్స్ సమ్మెకు తెలుగుదేశం తరుపున పూర్తిస్థాయి సాకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రేరణ తరగతులు, పరీక్షల కిట్లు పంపిణీ



నర్సాపురం, మేజర్‌న్యూస్ :స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో సాంఘిక సంక్షేమ విధ్యార్ధిని విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని కె.శోభారాణి ముఖ్య అతిధిగా విచ్చేసి, విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పదవ తరగతి పరీక్షలంటే ప్రధానంగా మీరు భయపడతారని, ఆ భయాన్ని వీడి , ఆత్మ విశ్వాసముతో చదివి, చదివిన దానిని ఆకళింపు చేసుకుని, దానిని మననం చేస్తూ ఉంటే పరీక్షలందు ఉత్తీర్ణులవడమే కాకుండా తరువాత ఉన్నత విధ్యకు కూడా అది పునాదిగా ఉంటుందనిఅన్నారు. శనివారం జరిగినఈ కార్యక్రమానికి నర్సాపురం సాంఘిక సంక్షేమ అధికారిని కె. బాలు సాధన అధ్యక్షత వహించి, మాట్లాడుతూ, " పరీక్షలందు మీరు ముందుగా ప్రశ్న పత్రాన్ని బాగా చదివి మీకు వచ్చిన సమాధానాలను ముందుగా వ్రాసి, మిగిలిన వాటికి ఆలోచన చేసి సమాధానాలను ఇచ్చినట్లైతే మంచి విజయం సాధిస్తారని" అన్నారు.ఈ కార్యక్రమములో శ్రీ వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా.చినమిల్లి శ్రీనివాస్ విధార్ధిని విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణ తరగతిని నిర్వహించారు. కార్యక్రమ తదనంతరం విద్యార్థులకు పరీక్షల కిట్లు అనగా పరీక్ష అట్ట, మేథమేటికల్ బాక్స్, పెన్, పెన్సిల్, రబ్బరు, ఆల్ ఇన్ ఒన్ పుస్తకం ఒకటి డా. చినమిల్లి సత్యానారాయణ రావు వ్రాసిన 'వ్యక్తిత్వ వికాశం' అనే పుస్తకాన్ని కళాశాల వారు విధ్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీరామకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. సాంఘిక సంక్షేమ సాధికారత పర్యవేక్షణాధికారి ఎస్. సత్యానారాయణ,భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం సహాయ సాంఘిక సంక్షేమ సాధికారత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ పాలకవర్గాలు పరస్పరం సహకరించుకోవాలి

## ఎంపీడీవో పద్మావతి




భీమడోలు,మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధికి, గ్రామపంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనతో పాటు ప్రజలకు మరింతగా సేవ చేసేందుకు పంచాయతీ పాలకవర్గం అధికారులు పరస్పరం సహకరించుకొని సమన్వయంతో పని చేయాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం గ్రామపంచాయతీ సాధారణ పరిపాలన, ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందికి ఒకరోజు పాటు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామపంచాయతీ పరిపాలన విధానంపై 36 అంశాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా గ్రామపంచాయతీ నిర్వచనం, ప్రభుత్వం గ్రామ పంచాయతీల మధ్య గల సంబంధం ,కార్యనిర్వహణాధికారి సర్పంచ్ విధుల మధ్య గల తేడా, గ్రామపంచాయతీ కార్యదర్శుల జాబ్ కార్డులు గురించి వివరించారు. ఇదే క్రమంలో మూడు అంచెల పంచాయతీరాజ్ సంస్థల మధ్య సమన్వయం, గ్రామ పంచాయతీ సమావేశాలు, సమావేశాల్లో ఎంపీటీసీల పాత్ర,పంచాయతీకి గల41 ఆదాయ మార్గాలు తోపాటు గ్రామపంచాయతీ సాధారణ నిధిలో గల అంశాలు, బడ్జెట్ కేటాయింపులు ఇతర అంశాల గురించి వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిపాలన విధానంపై సిద్ధం చేసిన బుక్ లెట్లను గ్రామపంచాయతీ అధికారులకు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీకి నివాళులను సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ విస్తరణాధికారి సుందరి పాల్గొన్నారు.

# ప్రజా కంటక పాలకులను గద్దె దింపండి...

**సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య...**




కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదింపాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పట్టణ కార్యాలయంలో మండల సమితి సమావేశం జమ్మి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రధాని మోడీ నాటి ఎన్నికల సందర్భంగా తాను అధికారంలో కి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని నమ్మబలికి అధికారంలోకి తీసుకు వచ్చిన తర్వాత మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను మోసం చేశారని విమర్శించారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందాయని ఆరోపించారు. రైతులు అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి ఆరుగాలం శ్రమించి పెట్టుబడి పెడితే నేడు తుఫాను ప్రభావంతో తీవ్ర నష్టాలలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించడంలో నిర్లక్ష్య వైఖరి ఆలంబించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నివేదిక అంచనా వేసి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రాన్ని నిధులు అడగడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. తక్షణం ప్రభుత్వం స్పందించి రూ.1000కోట్ల సాయం అందించాలని, పూర్తి పరిహారం రూ.10 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం నిమిత్తం అంగన్వాడీలు గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చేష్టలుడికి చూస్తుందని, ఇతర సిబ్బందితో తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రాలు నడపాలని చూడటం దుర్మార్గం అని విమర్శించారు. అంగ న్వాడీల న్యాయమైన సమస్యలు తక్షణం పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ అంగనవాడీలకు పూర్తి మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటుందని హెచ్చరించారు. రాబోయే ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సిపిఐ శ్రేణులు గ్రామశాఖలనుబలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యసాయ కార్మిక జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల ఏసు, మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయ రాజు, పట్టణ కార్యదర్శి షేక్. బాజీ, లక్క లక్ష్మణరావు, దుగ్గిరాల.నారాయణ రావు,గుదే. శ్రీను, జక్కు.మంగరావు, పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణలు

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వెల్లడి



భీమవరం,మేజర్‌న్యూస్ : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదులపై విచారణ పారదర్శకంగా చేపట్టినట్లు జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకుక్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుంద న్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను ఈనెల 26వ తేదీలోపు విచారణ చేసి పరిష్కరించి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదుల విచారణచేసి పరిష్కరిస్తు న్నామన్నారు. అర్హతకలిగిన ఒక్కఓటరునుతొలగించకుండా చూస్తున్నా మన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్,అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమదృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని,ఈవిషయమై రాజకీయ పార్టీల నాయకులుకూడా యువకులకు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి,ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నా మన్నారు .ఫిర్యాదుల పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని, తప్పులు లేని ఓటర్ల జాబితాతయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలనాయకుల సహకారం అందించాల న్నారు. 18ఏళ్ళునిడిన వారితో పాటు 17ఏళ్ల వయస్సు కలిగినవారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు.జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18ఏళ్ళునిండగానేఓటరుగానమోదు అవుతారన్నారు. ఓటుహక్కు పొందడం, వినియోగించుకోవడంపై అవగహన పెంచుకోవడంతో పాటుమిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డమ్మీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడంపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను చేసే సమయంలో వీడియో చిత్రీకరణ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా చూడాలని కోరారు.డమ్మి యంత్రాలపై ప్రదర్శన సందర్భంలో తీసిన వీడియో క్లిప్పింగ్ ను సాధారణ ఎన్నికల ఓటింగ్ అనంతరం నిజమైనదిగా చూపుతూ ప్రదర్శించి అపోహలను సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. చేర్పులు, మార్పుల జాబితాలను బిఎల్‌ఓల వద్ద పరిశీలించుకున్న మీదటే నిర్ధారణకు రావాలని సూచించారు. తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి పెద్ద మొత్తంలో స్వీప్ యాక్టివిటీ చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఏ ప్రాంతంలోనైనా స్వీప్ యాక్టివిటీ చేయాల్సిన అవసరం ఉందని మీరు కూడా భావించి మా దృష్టికి తీసుకువస్తేఆ ప్రాంతంలో కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పీ.ఎస్.ఇలు, డీ.ఎస్.ఇలు అన్ని కూడా తప్పుడు ఓట్లుగా నమోదైనట్లు అపోహలోఉన్నారని, అది వాస్తవం కాదన్నారు. మనిషి పోలిక, పేర్లు ఒకేలాగా ఉండడం, తదితర సారూప్యతలు టెక్నికల్‌గా జనరేట్‌అయిన లిస్టులో కనబడుతున్నాయని, ఇటువంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించుకున్న మీదటే ఓటుతొలగింపుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందవద్దని, హెల్ప్ డస్కులువద్ద పరిశీలించుకోవాలన్నారు. కచ్చితత్వం లేని ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని, ఈ విషయమై ఈసీఐ చర్యలకు ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు.ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోడే యుగంధర్ వైయస్సార్సీపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, తమలంపూడి వంశీ శ్రీనివాస రెడ్డి కాంగ్రెసు, కాటూరి కరుణాకర్ బిఎస్పీ , జెయన్ విగోపాలన్ సిపియం, ఎలక్షన్ తహాశీల్దారు వై దుర్గా కిషోర్, ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దారు యం సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సాబ్జికి ఘన నివాళులు



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులైన ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీకి సంతాప సమావేశం. జరిగింది. సభ్యులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు .శోకసముద్రంలో తల్లడిల్లుతున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ సాబ్జి వ్యక్తిత్వం గురించి,ఆయన చేసిన ఎన్నో సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుంపాల వెంకటేశ్వరరావు, సీనియర్ వాకర్ వాసవి సుబ్బారావు జగదీష్ బాలసుబ్రమణ్యం రీజినల్ కౌన్సిలర్ అక్బర్ రవి దర్బార్ భక్త అధినేత జగదీష్ సత్తార్ లాల్ సాహెబ్ గొంతిన రామకృష్ణ జంపా సూర్యనారాయణ విగ్నేష్ సయ్యద్ నజీర్ సూర్య మహాలక్ష్మి రవి కిలపర్తి వెంకటేశ్వరరావు మాధవరావు సూర్య జిల్లా వీరభద్రరావు గవ్వ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జితో జిల్లా కలెక్టర్ భేటీ

ఏలూరు,మేజర్‌న్యూస్ :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తుల వర్క్ షాపులో పాల్గొనేందుకు శనివారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి బి.కృష్ణమోహన్ ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా గెస్ట్ హౌస్‌లో న్యాయమూర్తి గౌరవ బి. కృష్ణమోహన్‌తో కొద్దిసేపు సమావేశం అయ్యారు.

# శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్



ద్వారకతిరుమల,మేజర్ న్యూస్ :ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ కుటుంబ సభ్యులతో ఆలయానికి సందర్శించారు. ఆలయ అధికారులు పండితులు దేవాలయ మర్యాదలతో స్వాగతం పలికాగా ప్రదక్షిణలు అనంతరం స్వామి వారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పండితులు వేద ఆశీర్వచనం పలికి స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి జ్ఞాపికను సమర్పించారు.

ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి జ్ఞాపకను ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సై సుదీర్ బాబు సిబ్బంది, ప్రోటోకాల్ సిబ్బంది, వున్నారు.